జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 4 | మే 2025 | పేజీలు:5




# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ - మిగతా 2లో

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి

ఖమ్మం జిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి

జూన్ 2026 వరకు ఖమ్మం జిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి

పలు అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల



# అభివృద్ధిలో రాజీ పడేది లేదు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు

బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత గురుకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సి.ఎం.





# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, బోనకల్ మండలం లక్ష్మీపురంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూలి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేదుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హాస్యాస్పదం చేశారని, ప్రకటనలకే పరిమితం కాకుండా సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుగా 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందని అన్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున యంగ్ ఇండియా సమీకృత - మిగతా 4లో

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలన్నారు. నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటిని మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్అండ్బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్టీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం ను కొనుగోలు చేయాలి

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్



నేలకొండపల్లి, మే 13 ప్రజా జ్యోతి : తడిసిన ధాన్యం ను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు దాటినప్పటికీ కాంటాలు వేయటం లేదని మండిపడ్డారు. కాంటాలు వేసిన బస్తాలను ఎగుమతులు చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని అన్నారు. తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదని అన్నారు. కొనుగోలు అలసత్వం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే కొనుగోలు, కాంటాలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కుల గణన నిర్ణయం పట్ల మోడీ చిత్రపటం కు పాలాభిషేకం చేశారు. కాశ్మీర్ లో టెర్రరిస్టుల దారుణాల ను నిరసిస్తూ పాకిస్తాన్ జెండాను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, కోటి హనుమంతరావు, తంగెళ్ల సతీష్, తొగాటి నాగచారీ, కందరబోయిన గోపి. కొండా హర్ష, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడుగురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు విధించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : స్థానిక నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిళ్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులను అభినందించిన మంత్రి, కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : స్థానిక 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంత్రి కి వివరించారు. మే 3వ తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కలవడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రిజల్ట్ లో విజయం సాధించిన విధంగా జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యువి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాస్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్, జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని తాను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్అండ్బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాప నలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట ట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి



అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : నేడు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్ టి ఏ – నీట్ – 2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ – 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపు లుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకు లు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా



ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎన్టిఏ నీట్ పరీక్ష కేంద్రాలు.. : ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. ప్రభుత్వం హైస్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం. ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్పి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం. యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.

# మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

### హైకోర్టు తీర్పును గౌరవించండి

### విలేకరుల సమావేశంలో అల్లిక వెంకటేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అప్పటివరకు పనులు చేపట్టరాదని స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దపాలుగా ఖమ్మం మున్నేరుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చిందని, ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పది అడుగుల మేర చెక్ డ్యాం కట్టడం వల్ల వరద నీరు బ్యాక్ కు ప్రవహించి అనేక నివాస గృహాల్లో కి నీరు వచ్చి చేరిందని తెలిపారు. చెక్ డ్యాం వల్ల ప్రకాష్ నగర్ కూడా కూలిపోయే ప్రమాదం ఉందని గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని, డ్యామ్ ఎత్తు తగ్గిస్తే పరివాహక ప్రాంతాలకు వరద నీరు రాదని అదేవిధంగా బ్రిడ్జి కూడా సేఫ్ గా ఉంటుందని పేర్కొన్నారు. వరద ప్రవాహం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం కాంక్రీట్ వాల్ ను ప్రస్తుతం నిర్మిస్తుందని, దీనివల్ల అనేకమంది భూ నిర్వాసితుల ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నాయని, బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇల్లు కలిగి ఉన్న వారికి రెండు ఫ్లాట్లు ఇస్తామని, ఖాళీ స్థలం ఉన్నవారికి ప్లాటు ఇస్తామని అవి కూడా ఖమ్మం నగరానికి దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇస్తామని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. రవాణా సౌకర్యం లేని, సుదూర ప్రాంతంలో ఖాళీ స్థలం ఇస్తామని చెప్పడం బాధితులను తీవ్ర అన్యాయానికి గురి చేయటమే అవుతుందని, ఇల్లు కోల్పోయిన వారికి రెండు ఫ్లాట్లు ఇస్తే బాధ్యతలు ఎలా



ఇండ్లు కట్టుకుంటారని, కట్నం కింద కూతురికి ఇచ్చిన ఫ్లాట్లు కోల్పోతే జనసంచారం లేని సుదూర ప్రాంతాల్లో విలువ లేని స్థలాన్ని ప్లాటుగా ఇస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కాయ కష్టం చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే వాటి విలువ ఎక్కువగా ఉంటుందని కానీ భూమికి విలువలేని ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఇస్తామని చెప్పటం వల్ల కొత్తగా మళ్లీ ఇల్లు నిర్మించుకోవాలంటే సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. 90 కోట్లు ప్రభుత్వం పరిహారం కింద డబ్బు విడుదల చేసింది అని ఆ డబ్బుతో అభివృద్ధి పనులు చేస్తామని అధికారులు ప్రకటించడం బాధ్యతలకు కేవలం డబ్బు ఇవ్వకుండా ఖాళీ స్థలాలు మాత్రమే ఇస్తామని అవి కూడా ఒకరికి ఒకరకంగానూ మరో ప్రాంతంలో మరో రకంగానూ అధికారులు వ్యవహరించడం మంచిది కాదన్నారు. మున్నేరు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అందుకు హైకోర్టు వారు భూనిర్వశిలకు అండగా తీర్పు వచ్చిందని, కాంట్రాక్టర్లు తక్షణమే పనులు నిలిపివేయాలని, బాధితులకు పరిహారం చెల్లించిన అనంతమే కాంక్రీట్ పనులు చేయాలని హైకోర్టు స్టే విధించింది అని అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిహారం చెల్లించే వరకు పనులు నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రమణ, జ్యోతి, పేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులు తొలగించండి

### సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని వెంటనే వాటిని పూడ్చి ప్రజల –ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా తెలిపారు. రహదారికి మరమ్మతులు నిర్వహించాలని –శనివారం సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. చినుకుపడిందంటే ఆ ప్రాంత మంత చిత్తడిగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు –పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారి వెంబడి ప్రయాణిస్తున్న ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదని ఆయన ఆరోపించారు. మూడు రహదారుల కూడలి సెంటరైనా ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారిలో వెళ్లాలంటేనే ప్రజలు భయపడు తున్నారు. వెంటనే గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, మాలకొండయ్య, మాడుగుల –నాగేశ్వరరావు, సిద్ది శ్రీనివాసరావు, కారం సామెలు, శీలం నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీరాం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల జాబితా వెరిఫికేషన్ శరవేగంగా పూర్తి చేయాలి

### ఎంపీడీఓ యం.యర్రయ్య

**నేలకొండపల్లి, మే 3 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పై విచారణ శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య సూచించారు. శనివారం మండలం లోని అనాసాగారం, ముజ్జుగూడెం తదితర గ్రామాలలో ఇరిగేషన్ ఏఈ రుత్విక్రెడ్డి లు క్షేత్ర స్థాయిలో చెక్స్ ను చేపట్టారు. ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితా ఆధారంగా ప్రతీ ఇంటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిసరాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఇళ్లు ఏ పరిస్థితిలో ఉంది... గోడలు ఏ విధంగా నిర్మించారు. అంతే కాకుండా పరిసర ప్రాంతాలలో లబ్ధిదారుల గురించి ఆరా తీస్తున్నారు. లబ్ధిదారులు చెప్పిన వివరాలు వాస్తవమా కాదా అనే విషయంలో క్షేత్ర స్థాయిలో అన్ని కోణాలలో పరిశీలన చేస్తున్నారు. ఆయా గ్రామాలలో జరిగే సర్వే ను ఎంపీడీఓ యం.యర్రయ్య పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితా పై వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎలా ఉంటే అలా యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు నివాసంలో సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఎన్నికలు జూన్ (వచ్చే నెల)లో జరుగుతాయి.ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం కాల పరిమితి ఈ నెల 5వతేదీ (మే)తో పూర్తవుతుండడంతో సంఘం ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశమయ్యారు.సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూన్ మాసంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీబీఐ మాజీ డైరెక్టర్ జే.డీ. లక్ష్మీ నారాయణ,ఐఆర్ఏస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేస్తూ, వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ఎన్నికల నిర్వహణకు మున్నూరుకాపు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల శాఖల అధ్యక్షులు, సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సహకరించాల్సిందిగా అపెక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు,వీరమల్ల ప్రకాష్,సీ.విఠల్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,మంగళారపు లక్ష్మణ్,ఆకుల రజిత్,ఊసా రఘు, అనిల్ లవంగాల, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,చందు జనార్ధన్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆవుల రామారావు,బేతి శ్రీధర్,తూము మనోజ్ తదితరులు హాజరయ్యారు.అపెక్స్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను సంఘం ప్రముఖులు రౌతు కనకయ్య,గాలి అనిల్ కుమార్,తూడి ప్రవీణ్,చల్లా హరిశంకర్ బలపర్చారు.సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.

## న్యాయం చేయండి

**ఇంటి సరిహద్దులు తేల్చడంటూ ఎమ్మార్వో,ఎంపీడీఓ కి వినతిపత్రం**

**కల్లూరు, మే 3 (ప్రజా జ్యోతి) :** ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఇంటి స్థలం వివాదాస్పదంగా మారిన ఘటన మండల పరిధిలోని తూర్పు లోకారంలోని చోటుచేసుకుంది.బాధితులు చెప్పిన వివరాల ప్రకారం ఇంటి నెంబర్ 1-82/1 గల రేకుల షెడ్డులో ఇలారపు మధు,తండ్రి నగేష్ తన భార్య ముగ్గురు పిల్లలు నివాసం ఉంటున్నారు.ఆ ఇంటిని తన బాబాయి కుమారుడైన ఇలారపు శివ వద్ద కొనుగోలు చేశాడని తెలిపారు.ఏప్రిల్ 25 వ తారీఖున అదే గ్రామానికి చెందిన తడికమళ్ల కృష్ణ మరియు మరో వ్యక్తులు కలిసి మా రేకుల షెడ్డు ను ధ్వంసం చేసి మాపై దాడి చేసి మమ్మల్ని బయటకు వెళ్ళగొట్టారని తెలిపారు.ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆ తర్వాత మే రెండవ తేదీన పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన జాబిశెట్టి చిన్న శ్రీను,పెద్ద శ్రీను,మాడిశెట్టి చిన్న శ్రీను వచ్చి డోజర్ తో పడి ఉన్న రేకుల షెడ్డు ను పక్కకు నెట్టడం జరిగిందని తెలిపారు.గ్రామానికి చెందిన తడికమళ్ల కృష్ణ,లలిత దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆ ఇంటిని నా స్థలంలో కట్టేందుకు కుట్రపూరితంగా నాపై దౌర్జన్యానికి దిగుతూ నన్ను,నా పిల్లల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.నాకు ఆ స్థలం తప్ప మరే ఆధారం లేదని ఉన్న ఇల్లుని పడగొట్టడంతో పక్కనున్న ప్రభుత్వ పాఠశాలలో నా ముగ్గురు పిల్లలతో తలదాసుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ స్థలంలో తడికమళ్ల కృష్ణ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించకుండా నిలిపివేయాలని అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు.అదేవిధంగా వివాదంగా మార్చిన నా స్థలాన్ని సర్వే చేయించి నా ఇంటి సరిహద్దులను గుర్తించి నాకు న్యాయం చేయాలని శనివారం స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడికి,ఎంపీడీవో చంద్రశేఖర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. వివాదాస్పదంగా మారిన భూ సమస్యను అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుకున్నారు.




# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**కుసుమంచి, మే 3 (ప్రజా జ్యోతి) :** భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అచ్చంపేట పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు పుణ్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి మండలం ఇంచార్జి రేఖ సత్యనారాయణ పాలేరు ఇంచార్జి నున్న రవికుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి. ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వందేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుంది. కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం .బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ జరిపిన కుల గణన అస్తవ్యస్తంగా ఉంది .అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అని ఆయన ఆరోపించారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే 2011 లో నిర్వహించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గడ్డం వెంకటేశ్వర్లు, బీజేపీ ఖమ్మం జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవిరాథోడ్, జిల్లా కార్యదర్శి హాట్యాయ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొన్నం ప్రభాకర్, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ నాయక్, నరేష్ దమళ్ళ ప్రభాకర్, వెంకన్న, వీరన్న, బద్దం వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, వేణు, వినోద్, సైదా తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

గురుకులాలకు డిమాండ్ పెరిగిందని, ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. 105 పాఠశాలల నిర్మాణ పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25 ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు. భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్న%శీ%చందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి సంక్షేమ హాస్టల్ విద్యార్థి ఈనాటి సంక్షేమ హాస్టల్ అధికారి

**బచ్చోడు యువకుడు డాక్టర్. తిమ్మిడి నాగరాజు**




**తిరుమలయపాలెం, మే 3 (ప్రజా జ్యోతి) :** ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలలో ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన డాక్టర్ తిమ్మిడి నాగరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను అంతా పూర్తి చేసుకుని ఏప్రిల్ 30న (భద్రాద్రి జోన్ 4,( నోడల్ ఆఫీసర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఎస్సీ డి డి హనుమకొండ వారి చేతుల మీదుగా నియామక పత్రం అందుకొని ఈనెల రెండవ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఖమ్మం జిల్లా ఎస్సీ డీడీ సత్యనారాయణ కి జాయినింగ్ రిపోర్ట్ ను సమర్పించారు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైన డాక్టర్ తిమ్మిడి నాగరాజు నేపథ్యాన్ని పరిశీలిస్తే వారు మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారు, మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు ఉంటూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుబ్లేడులో. ఆరు ఏడు తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో, ఎనిమిది తొమ్మిది పది తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోకినపల్లి(2006) నందు ప్రాథమిక విద్యా అభ్యాసం పూర్తి చేసుకుని, ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో ఇంటర్,(2006-08) అలాగే ఎస్.ఆర్ అండ్ బి. జీ. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు డిగ్రీ (2009-12) పూర్తి చేసి తదనంతరం ఉన్నత చదువుల రీత్యా పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమమైన ర్యాంకు సాధించి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పేజీ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2012-14), బి ఎడ్,(2015-16) పూర్తి చేసి అదే కళాశాల లో పి హెచ్ డి, పూర్తి చేసి 2023 లో డాక్టరేట్ పట్టా పొందారు అనంతరం జూన్ 2023 సంవత్సరం నుంచి సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ లోని కాజీపేటలో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుంచి ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ లో పి హెచ్ డి పట్టా పొందే వరకు విద్యాభ్యాసం అంత కూడా ప్రభుత్వ హాస్టల్స్ లోనే ఉంటూ ఉన్నతమైన చదువులు అభ్యసించినందుకు, ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు మూడు నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే ఉంటూ చదువుకొని అదే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కి అధికారిగా ఎంపిక అవడం నిజంగా చాలా గర్వంగా ఉందని వారు ఉద్ఘాటించారు. ఒక మారుమూల బచ్చోడు గ్రామంలోని పేద దళిత(బైండ్ల) కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులైన తిమ్మిడి వెంకన్న సుభద్రల సహకారంతో, బాబాయి తిమ్మిడి హనుమంతరావు గారి, ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు, కళాశాలలో చదువుకునే రోజుల్లో తాను అనుభవించే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలలో మరియు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినట్టు పేర్కొన్నారు, అందుకని జిల్లాలోని మారుమూల ప్రాంతమైన సత్తుపల్లి తాలూకా, వేంసూరు లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎంపిక చేసుకున్నానని తద్వారా గ్రామీణ ప్రాంతాల పేద దళిత విద్యార్థులకు ప్రభుత్వం కలిపించే విద్యా అవకాశాలను వివరిస్తూ వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి తన వంతుగా కృషి చేస్తాననీ తెలిపారు.

# తండాల గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించాలి, గిరిజన సమస్యలను పరిష్కరించాలి

### ఖమ్మంలో గిరిజన అభివృద్ధికి ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలి

### గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం వీరభద్రం

**తిరుమలాయపాలెం, మే 3, (ప్రజా జ్యోతి) :** పాలేరు నియోజకవర్గం పరిధిలో వివిధ గిరిజన తండాల పంచాయతీలకు సొంత భవనాలు లేక గుడిసెల్లోనే పరిపాలన కొనసాగుతుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు మంజూరు చేసి నిర్మించాలని, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం తిరుమలాయపాలెం లో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షులు భూక్యా నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది, ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తండలలో తాగు నీటి సమస్యతో పాటు స్థానిక అనేక సమస్యలతో గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని కోరారు, గిరిజనుల సాగులో ఉండి ఇప్పటికీ భూమిపై పట్టా పొందని వారికి భూభారతి చట్టంలో అందరికీ హక్కులు కల్పించాలని కోరారు, పాలేరు నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి సాధించాలంటే ముందుగా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు గిరిజన, దళిత గ్రామాల ప్రజలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని గుర్తు చేశారు, గిరిజన సమగ్ర




అభివృద్ధికి జిల్లాలో ఉన్న మంత్రులు స్పందించి వెంటనే ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు, తిరుమలాయపాలెం మండలం వివిధ తండాలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి సమస్యలపై ఆందోళన పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, గిరిజన సంఘం కార్యకర్తలకు తండాలో గిరిజనులందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, సమావేశంలో గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, గుగులోత్ నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ హలవత్ రామీ బాయ్, వడిత్తియా రూప్లా నాయక్,బోడ రేణుకా, భూక్యా వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో కల్లాల వద్ద ఉన్న రైతుల వడ్లను కొనుగోలు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో




**తిరుమలాయపాలెం, మే 3, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో రైతులు వడ్లను కోసి నెల రోజులుగా రోడ్లపై ఆరబోసుకొని ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందని అని ఎదురుచూస్తున్న పట్టించుకునే నాథుడే లేడని, ఆ యొక్క వడ్లు వర్షానికి తడుస్తూ, గాలి దుమ్ములకు పట్టాలు లేచిపోతూ రోజు వాటిని సరి చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, వెంటనే రైతుల వద్ద ఉన్న వడ్లనుకొని రైతులను ఆదుకోవాలని కోరుతూ బంధం పల్లి దగ్గర రహదారిపై రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ యొక్క రాస్తారోకోను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బింగి రమేష్, తుళ్లూరు నాగేశ్వరావు, పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటను పండించి రోడ్డుమీదికి తీసుకొస్తే వాటిని అమ్ముకోవటానికి నెల రోజులుగా రైతు రోడ్డు మీదనే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని అధికారులను అడిగితే బస్తాలు లేవని, లారీలు లేవని, కుంటి సాకులు చెప్తున్నారు కింటాకు 5 కేజీల పైగా తరుగు తీస్తున్న పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, మంత్రి స్పందించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు ఈ యొక్క రాస్తారోకో స్పందించిన వ్యవసాయ అధికారి శరత్, ఆత్మ కమిటీ చైర్మన్ చావ శివరామకృష్ణ, ఎమ్మార్వో మాట్లాడుతూ రెండు రోజుల్లో సమస్యని పరిష్కరిస్తామని, రాస్తారోకో విరమించాలని వారు కోరారు. రాస్తారోకో వద్దకు ఏవో శరత్ వచ్చి అన్ని రకాలుగా చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, దాసరి మహేందర్, కోడి లింగయ్య, కోడి విరేష్, చాగంటి వీరస్వామి, దుబ్బాకుల లింగస్వామి, వీరభద్రం, సాగర్, గురప్ప, స్వరూప, హల్వాల ఐమా, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన కొలపనేని



**సత్తుపల్లి, మే 3 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ పుట్టినరోజు సందర్భంగా సుమారు 100మంది ఉపాధి హామీ కూలీలకు స్వీట్స్, మజ్జిగ పంపిణీ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఉపాధి హామీ కూలీల మధ్యలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎండ తీవ్రతను బట్టి మజ్జిగ పంపిణీ చేయడం వల్ల కాస్త ఉపశమనం కలుగు తుందని, ఇలా సేవా కార్యక్రమాలు చేయటం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి లారీ యూనియన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు,పానేం ఈశ్వర్ ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## మోదుగుముడి రిషితకు మట్టా అభినందన

**సత్తుపల్లి, మే 3 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాలయం స్కూల్లో పదవ తరగతి ఇటీవల ప్రకటించిన ఫలితాలలో మోదుగుమోడి రిషిత కు టౌన్ 3 ర్యాంక్, 582మార్కులు రావటంతో, శనివారం డాక్టర్ మట్టా నివాసంలో ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. మంచి భవిష్యత్తు ఉందని, మంచి గోల్ తో ముందుకు వెళ్లాలని, ఉన్నత శిఖరాలకు చేరుకొని, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, తల్లిదండ్రుల కు,సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం, నగరం లోని తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథక 163 మంది లబ్ధిదారులకు కోటి 63 లక్షల 18 వేల 900 రూపాయలు గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 42వ డివిజన్ లో మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి లబ్దిదారులకు చెక్కులు క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి హేమంత్ కర్ణాటకలో మృతి

**సత్తుపల్లి, మే 3 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు శ్రీలతల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటకలో గల చిందాసి మండలంలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా



ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్క గాని ఒక్క కుమారుడు, చేతికి అంది వచ్చిన కుమారుడు ఒక్కసారిగా మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. కాకర్లపల్లి గ్రామం అంతా విషాదఛాయలు కమ్ముకున్నాయి. అందరికీ సుపరిచితుడైన శ్రీనివాస్ రావు ఇంట్లో మరణ వార్త తెలియగానే గ్రామంలో ఉన్న అందరూ ఆయన ఇంటి వద్దనే గుమికూడు కన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు కర్ణాటక చేరుకొని మృతదేహాన్ని కాకర్లపల్లికి తీసుకువచ్చి ఉన్నారు.